



# కరపత్రం

SINCE 2014

ఆదివారం జనవరి 5 2025 | సంపుటి :0 | సంచిక : 85 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## సినిమాల పేర్లు తెలుగులో ఉంటే బాగుంటుంది..

- భాషను వాడటం ద్వారానే పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.
- మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిఅన్నారు.
- హైదరాబాద్‌లో కొనసాగుతున్న తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.




పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు.

"వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించుకోవాలి. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలి" అని కిషన్ రెడ్డి అన్నారు.

## యాదగిరిగుట్ట మండలంలో భారీ పేలుడు..


## 8 మందికి తీవ్ర గాయాలు

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మండలంలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది.


2లో

## తెలంగాణపై పోలవరం ప్రాజెక్టు ప్రభావం..


## అధ్యయనానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపై ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## అక్షరం మార్పు కోసం అక్షరాల 1000 కోట్ల ఖర్చా..?

## రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న వృథా ఖర్చులపై కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయాలనే లక్ష్యంతో పేర్లను మార్చుతూ.. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

2014లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం.. తెలంగాణ రాష్ట్ర పేరును టీఎస్(తెలంగాణ స్టేట్)గా మార్చిన విషయం తెలిసిందే. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. టీఎస్‌ను టీజీగా మార్చేసింది. అయితే ఒక్క అక్షరం మార్పు కోసం అక్షరాల రూ. 1000 కోట్ల ఖర్చా..? అంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు.

రైతు భరోసా ఇచ్చింది లేదు.. రుణమాఫీ సక్కగా చేసింది లేదు.. పెన్షన్ పెంచింది లేదు.. ఆరు గ్యారెంటీల అమలుకు దిక్కులేదు.. కానీ.. ఆగమేఘాల మీద అనవసరమైన వాటి కోసం వేల కోట్ల ఖర్చు పెట్టేందుకు మనసొచ్చిందా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు.

నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లు.. ఒక్క అక్షరం మార్పు కోసం అక్షరాల 1000 కోట్ల ఖర్చా? వెయ్యి కోట్లు కాదు లక్ష కోట్లు ఖర్చుపెట్టినా.. తెలంగాణ అస్థిత్వాన్ని చెరపలేవు.. నాలుగు కోట్ల గుండెలపై కేసీఆర్ చేసిన సంతకాన్ని మార్చలేవు.. అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు.

## సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే



- సూర్యాపేట : తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే అని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు డ్రా పద్ధతిన ఇంటి నెంబర్లను ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి కేటాయించారు.

ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ పారదర్శకంగా జరిగింది. నిజమైన అర్హతగల పేదలకే ఇండ్లు కేటాయింపు జరిగింది. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల కోడ్, ఇతర పనుల జాప్యం వల్ల నెంబర్లు కేటాయింపు ఆలస్యమైంది. సూర్యాపేట నియోజకవర్గంలో ఎటువంటి అవకతవకలకు అవకాశమివ్వను. ప్రశాంతతకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. డబుల్ బెడ్రూం ఇండ్ల నెంబర్లు తీసుకున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు. త్వరలోనే పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు చేసుకుందామని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తెలిపారు.

## నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి



నల్లగొండ : నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మిర్యాలగూడెం మండలం దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన గందం శ్రీనివాస్ (33) నల్గొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తుండగా, అదే వైపు నుంచి వస్తున్న కారు మిర్యాలగూడ వైపు అతివేగంగా వెళతూ వెనుక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. అనంతరం కారు రోడ్డు పక్కన ఉన్న ఒక చెట్టును ఢీ కొట్టి ఆగిపోయింది.

కారు నుజ్జునుజ్జు కాగా ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీనివాస్ కొద్ది దూరంలో ఎగిరిపడి చనిపోయారు. కారులో ఉన్న మరో మహిళ సైతం కారులో నుంచి ఎగిరి పక్కనే ఉన్న పొలాల్లో పడి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. కారులోని మరో ఇద్దరికి సీరియస్‌గా ఉండటంతో, చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## రైతు భరోసాను ఎగ్గొట్టేందుకే

## కేటీఆర్‌పై కేసు : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

2లో

# రైతు భరోసాను ఎగ్గొట్టేందుకే కేటీఆర్‌పై కేసు : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

సూర్యాపేట : రైతు భరోసాను ఎగ్గొట్టేందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. దేశంలో అతి చెత్త కేసుల్లో మాజీ మంత్రి కేటీఆర్‌పై నమోదైన కేసు తప్ప మరొకటి లేదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

బడే బాయ్, చోటే బాయ్ కలిసి ఏం పనులు చేస్తున్నారో ప్రజలు గమమనిస్తున్నారు. అయినా వీళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇచ్చినోడు తెలుసంట.. తీసుకున్నోడు తెలవదంట.. ఇది ఏం కేసో రేవంత్ రెడ్డికే తెలియాలి. తీసుకున్నోడు వచ్చి రేవంత్ రెడ్డిని కలిసిండు కాబట్టి ఆయనపై కేసు లేదు.. ఇందులో మొదటి నేరస్థుడు రేవంత్ రెడ్డి అందులో ఎలాంటి సందేహం లేదని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

రైతు భరోసా ఎగ్గొట్టడానికి, రైతులను పక్కదారి పట్టించేందుకే కేటీఆర్‌పై పెట్టిన కేసును ముందుకు తీసుకువస్తున్నాడని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ జాబితాను ఫైనాన్స్ సెక్రటరీ సంతకం పెట్టి విడుదల చేయాలి. రుణమాఫీ కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి మాత్రం అందరికీ రుణమాఫీ చేశామని చెబుతుండు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతు రుణమాఫీకి ఎలాంటి నిబంధనలు పెట్టలేదు.. ఇప్పుడు నిబంధనలు పెడుతున్నారు. రుణమాఫీ విషయంలో రూ. 46 వేల కోట్లు అని చెప్పి రూ. 36 వేల కోట్లు కేటాయించి, రూ. 26 వేల కోట్లు క్యాబినెట్లో ఆమోదించి రూ. 18 వేల కోట్లను విడుదల చేసి 12 వేల కోట్లను మాత్రమే మాఫీ చేశారని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు.

కేసీఆర్ తెచ్చిన ప్రతి అప్పుకు ఆస్తి ఉందని, సంవత్సర కాలంలో మీరు తెచ్చిన రూ. 1,28,000 కోట్లతో ఎక్కడైనా ఒకచోట ఒక్క ఆస్తి నిర్మాణమైన చేశారా చెప్పాలి.. కొత్త పథకం ఏమైనా ఇచ్చారా చెప్పాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏ పథకానికి ఒక రూపాయి ఇవ్వకుండా ఢిల్లీకి కొన్ని, మీరు కొన్ని పంచుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన అప్పు వేస్తున్నారు. రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి ఒక ఉద్యోగం ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న ప్రజాప్రతినిధులను ప్రతి వర్గం నిలదీయాల్సిన అవసరం ఉంది అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

## ఈడీ దురుసుతనంపై సుప్రీంకోర్టు ఆగ్రహం



దిల్లీ: హరియాణాలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సురేందర్ పన్వర్‌ను 15 గంటల పాటు ప్రశ్నించటమే కాకుండా అతని పట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ (ఈడీ) అధికారులు దురుసుగా, అమానవీయంగా ప్రవర్తించారని సుప్రీంకోర్టు మండిపడింది. పన్వర్ అరెస్టు అక్రమమేనంటూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును సమర్థించింది. అక్రమ మైనింగ్‌కు సంబంధించిన కేసులో ఈడీ అధికారులు వ్యవహరించిన తీరును జస్టిస్ అభయ్ ఎస్.ఓక్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది. బలవంతపెట్టి వాంగ్మూలం తీసుకున్నట్లుగా ఉందని పేర్కొంది. పన్వర్ అరెస్టు అక్రమమేనంటూ హైకోర్టు వెలువరించిన ఉత్తర్వులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఈ మేరకు ఈడీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. నిందితుడిపై మనీలాండరింగ్ కేసు విచారణను కొనసాగించడాన్ని హైకోర్టు ఉత్తర్వు ప్రభావితం చేయబోదని స్పష్టం చేసింది.

అప్పీళ్ల దాఖలులో కేంద్ర ప్రభుత్వం, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అనవసరంగా ఆలస్యం చేస్తున్నాయని, దీనిపై అవి సింహావలోకనం చేసుకోవాలని సుప్రీంకోర్టు శుక్రవారం హితవు పలికింది. 95శాతం కేసుల్లో సకాలంలో అప్పీళ్లు దాఖలవుతున్నప్పుడు కేంద్రం అలా ఎందుకు చేయలేకపోతోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. ఓ దివాలా కేసు పరిష్కారానికి జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్ జారీ చేసిన ఉత్తర్వును ఎన్‌హెచ్‌ఏఐ సుప్రీంలో సవాలు చేసింది. ట్రైబ్యునల్ ఉత్తర్వుపై ఎన్‌హెచ్‌ఏఐ 295 రోజుల తరవాత అపీలు దాఖలు చేసింది. ఇంతటి ఆలస్యం జరగకూడదని సీజేఐ వ్యాఖ్యానించారు. తీవ్రమైన జాప్యాన్ని కారణంగా చూపిన సర్వోన్నత న్యాయస్థానం ఎన్‌హెచ్‌ఏఐ అపీలును కొట్టివేసింది.

## నాకు అద్దాలమేడ లేదు: మోదీ



దేశ రాజధాని నగరంలోని దిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను శుక్రవారం ప్రారంభించిన ప్రధాని మోదీ.. ఆప్ సర్కారుపై మాటల దాడికి దిగారు.

దిల్లీలోని అశోక్‌విహార్ మురికివాడల ప్రాంతంలోని నివాస సముదాయంలో ఓ ఫ్లాట్‌ను పరిశీలిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్

దిల్లీ: దేశ రాజధాని నగరంలోని దిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను శుక్రవారం ప్రారంభించిన ప్రధాని మోదీ.. ఆప్ సర్కారుపై మాటల దాడికి దిగారు. "మోదీ తన కోసం అద్దాలమేడ (శీష్ మహల్) కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసు. అయినప్పటికీ గత పదేళ్లలో దేశంలోని పేదల కోసం 4 కోట్ల ఇళ్లను నిర్మించి వారి కలలను సాకారం చేశాం" అని అన్నారు. మలిదశలో పట్టణ పేదలకు కోటి ఇళ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల లబ్ధిదారులకు అశోక్ విహార్ ప్రాంతంలో నిర్మించిన స్వాభిమాన్ అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల తాళాలను ప్రధాని అందజేశారు. ఆప్ పాలన దిల్లీకి ఆపదగా మారిందని, గత పదేళ్ల నుంచి దేశ రాజధానిని తన గుప్పిట్లోకి తీసుకొన్నవారి పాలన ఇంకా కొనసాగితే దిల్లీ పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని మోదీ అన్నారు.

### ప్రసంగంలో 39 నిమిషాలు తిట్లే: కేజ్రీవాల్

దిల్లీ ప్రగతికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చేయూతను అందించకపోయినా, ప్రధాని మోదీ తన 43 నిమిషాల ప్రసంగంలో 39 నిమిషాలు ప్రజలు భారీ మద్దతుతో ఎన్నుకొన్న దిల్లీ సర్కారును తిట్టడానికే కేటాయించారని ఆప్ సుప్రీం నేత అరవింద్ కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. తన కోసం రూ.2,700 కోట్ల నివాసం కట్టుకొని, రూ.10 లక్షల సూట్లు ధరించి.. రూ.8,400 కోట్ల విమానంలో విహరించే వ్యక్తి నోట 'అద్దాలమేడ' వంటి మాటలు సముచితంగా లేవన్నారు.

## ఆ విషయాన్ని బహిరంగంగా ప్రకటించండి: భాజపా-కాంగ్రెస్‌కు కేజ్రీవాల్ సవాల్



దిల్లీ: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో దిల్లీ రాజకీయాలు వేడెక్కాయి. ఈ తరుణంలో భాజపా, కాంగ్రెస్‌పై ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ ఎన్నికల్లో రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని మండిపడ్డారు.

పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలేదని ఆరోపిస్తూ ఆ రాష్ట్రానికి చెందిన కొందరు మహిళలు పార్టీ అధినేత కేజ్రీవాల్ నివాసం ముందు నిరసన తెలిపారు. దీనిపై ఆయన స్పందించారు. "కాంగ్రెస్, భాజపా రెండూ కావాలనే కూటమిగా ఏర్పడి మాపై దాడి చేస్తున్నాయి. ఆ మహిళలు వారి పార్టీలకు చెందినవారే. వారు పంజాబ్ నుంచి రాలేదు. ఆ రాష్ట్ర ప్రజల మద్దతు మాకే ఉంది. దిల్లీ ఎన్నికల్లో ఆప్‌పై పోటీ చేస్తున్నట్టు భాజపా-కాంగ్రెస్ అధికారికంగా ప్రకటించాలి. కాంగ్రెస్‌ను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు" అని దుయ్యబట్టారు.

ఇదిలా ఉంటే, కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ ప్రకటించనప్పటికీ.. ఇప్పటికే అన్ని పార్టీలు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. తాజాగా భారతీయ జనతా పార్టీ దిల్లీ ఎన్నికల కు అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు పోటీగా మాజీ ఎంపీ పర్వేశ్‌వర్మ బరిలోకి దింపింది. 70 శాసనసభ స్థానాలు ఉన్న దిల్లీ ప్రస్తుత అసెంబ్లీ గడువు ఈ ఏడాది ఫిబ్రవరితో ముగియనుంది. మరికొన్ని రోజుల్లో ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆమ్‌ఆద్మీ పార్టీ మొత్తం అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ కూడా కొంతమంది పేర్లను ప్రకటించింది.

## ఒకవైపు నిరాహార దీక్ష.. మరోవైపు లగ్జరీ వ్యానిటీ వ్యాన్: చర్చనీయాంశంగా పీకే వ్యవహారం



పట్నా: బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ.. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తోన్న సంగతి తెలిసిందే. పట్నాలోని గాంధీమైదాన్‌లో మహాత్ముడి విగ్రహం వద్ద ఈ నిరశన చేస్తున్నారు. ఈ సమయంలో అక్కడ ఓ లగ్జరీ వ్యాన్ ఉండటం చర్చనీయాంశమైంది.

ఆ వ్యాన్ ప్రశాంత్‌కిశోర్‌కు చెందినదే. అందులో ఏసీ, కిచెన్, బెడ్రూం వంటి సకల సదుపాయాలు ఉన్నాయి. కోట్ల రూపాయల విలువైన ఆ వాహనం .. వేదిక పక్కన ఉండటంతో నెట్టింట్లో పలు వ్యాఖ్యానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనిపై జన్ సురాజ్ పార్టీ ప్రతినిధి స్పందిస్తూ.. "ఆ వ్యాన్ అక్కడ ఉండటం అసలు సమస్య కానే కాదు. ఇక్కడ పట్టించుకోవాల్సిన అంశం విద్యార్థుల భవిష్యత్తు. పీకే ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకే దానిని మధ్యలోకి లాగుతున్నారు" అని విమర్శించారు.

డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఈక్రమంలో ఉద్యోగార్థులు తమ ఆందోళనల్ని ఉద్ధృతం చేయగా.. ప్రశాంత్ కిశోర్ వాళ్లకు మద్దతుగా నిలిచారు. విద్యార్థుల సమస్య పరిష్కారం అయ్యేవరకు నా నిరశన కొనసాగుతుందని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు.

## లోయలో పడిన వాహనం..నలుగురు సైనికుల మృతి.. ఒకరి పరిస్థితి విషమం



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పహారా కాసేందుకు వెళ్తున్న ఓ సైనిక వాహనం బందిపొరాలోని వులార్ వ్యూపాయింట్ వద్ద అదుపుతప్పి.. లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు సైనికులు మృత్యువాత పడగా.. మరొకరికి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనా స్థలిలోనే ఇద్దరు జవాన్లు మృతి చెందగా.. క్షతగాత్రులను బందిపొరా జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు శ్రీనగర్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మరో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. వారం రోజుల క్రితం పూంఛ్ జిల్లాలోనూ ఇదే తరహా ప్రమాదం చోటు చేసుకుంది. జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం గరోవా ప్రాంతంలోని 300 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంచు ఎక్కువగా కురుస్తుండటంతో రోడ్డును అంచనా వేయలేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## యాదగిరిగుట్ట మండలంలో భారీ పేలుడు.. 8 మందికి తీవ్ర గాయాలు

మొదటిపేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మండలంలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. పెద్దకందుకూరులో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో సంభవించిన పేలుడు ధాటికి 8 మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ కార్మికుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు.

ఎమర్జెన్సీ సైరన్‌తో పరిశ్రమ యాజమాన్యం కార్మికులను అప్రమత్తం చేసింది. దీంతో భయంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. అయినప్పటికీ 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బంగ్లాదేశ్ జల సరిహద్దులపై బీఎస్ఎఫ్ నిఘా కట్టుదిట్టం



ఇంటర్నెట్ డెస్క్: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా పదవి నుంచి దిగిపోయిన అనంతరం భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు బలహీనం అయిన విషయం తెలిసిందే. అనంతరం అక్కడ హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ప్రభుత్వంతో భారత్‌కు దూరం పెరుగుతోంది. ఈక్రమంలో బంగ్లాదేశ్ జల సరిహద్దులపై సరిహద్దు భద్రతా దళం నిఘా కట్టుదిట్టం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

భారత్‌లోని పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలతో బంగ్లాదేశ్ 4 వేల కిలోమీటర్ల సరిహద్దు పంచుకుంటుంది. గంగ, బ్రహ్మపుత్ర, సుందర్బన్‌లకు 53 కంటే ఎక్కువ చిన్న నదులు, వాగులు సరిహద్దులుగా ఉన్నాయి. అయితే నీటి పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతుంటాయి కాబట్టి 24 గంటలూ ఆ ప్రాంతాల్లో నిఘా ఉంచామని బీఎస్ఎఫ్ వర్గాలు వెల్లడించాయి. వీటికోసం ఈస్టర్న్ కమాండ్ కొత్తగా 'తేలియాడే సరిహద్దు ఔట్ పోస్టు'లు ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నాయి. ఇవి జల సరిహద్దుల్లో గస్తీ నిర్వహణకు సహకరిస్తాయని అధికారులు పేర్కొన్నారు.

1970కి ముందు పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులు బెంగాల్ జలాల ద్వారా జమ్మూకశ్మీర్‌లోకి ప్రవేశించేవారని, ప్రస్తుతం అక్కడి ప్రభుత్వం మారినందున మళ్లీ పాకిస్థాన్ ఉగ్రవాదులకు భారత్‌లోకి ప్రవేశించే అవకాశం ఉండొచ్చని ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. గత పది రోజుల్లో బెంగాల్ సరిహద్దు జలాల ద్వారా దేశంలోకి ముగ్గురు ఉగ్ర అనుమానితులు ప్రవేశించగా.. వారిని అదుపులోకి తీసుకున్నట్లు బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఉగ్రవాదులు దేశంలోకి చొరబడడానికి నీటి మార్గాలను ఎంచుకుంటుండడంతో జల సరిహద్దులపై నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా పదవిని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతుండడం, ఇస్కాన్ కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్‌ను అరెస్టు, భారత్‌కు చెందిన హిందువులపై, దేవాలయాలపై దాడులు వంటి పరిస్థితుల నేపథ్యంలో భారత్- బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు బలహీనం అవుతున్నాయి. అయినప్పటికీ తాము సత్సంబంధాలు కొనసాగించాలని భావిస్తున్నట్లు ఇరుదేశాలు పేర్కొంటున్నాయి.

## అణు శాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం కన్నుమూత

ముంబయి: ప్రముఖ అణు శాస్త్రవేత్త డాక్టర్ రాజగోపాల చిదంబరం (88) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ముంబయిలోని జస్‌లోక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. పోఖ్రాన్ న్యూక్లియర్ పరీక్షల్లో ఆయన కీలక పాత్ర పోషించారు.

చెన్నైలో జన్మించిన రాజగోపాల చిదంబరం.. మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్‌తో బీఎస్సీ పూర్తి చేశారు. 1962లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి పీహెచ్‌డీ సాధించారు. 1974లో జరిపిన పోఖ్రాన్ 1 (ఆపరేషన్ స్మైలింగ్ బుద్ధ), 1998లో నిర్వహించిన పోఖ్రాన్ 2 (ఆపరేషన్ శక్తి) అణు పరీక్షల్లో కీలకంగా పనిచేశారు. ఈ రెండు పరీక్షల్లో పాలుపంచుకొన్న అణు శాస్త్రవేత్తగా రాజగోపాల చిదంబరం అరుదైన ఘనత సాధించారు.

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డైరెక్టర్‌గా వ్యవహరించిన రాజగోపాల చిదంబరం.. అణుశక్తి కమిషన్‌కు ఛైర్మన్‌గానూ సేవలందించారు. అణుశక్తి విభాగం కార్యదర్శిగా, భారత ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం 1975లో పద్మశ్రీ, 1999లో పద్మవిభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

మోదీ, చంద్రబాబు దిగ్భ్రాంతి..

రాజగోపాల చిదంబరం మరణంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "భారత అణు కార్యక్రమ నిర్మాతల్లో రాజగోపాల కీలకమైన వ్యక్తి. దేశ శాస్త్రీయ, వ్యూహాత్మక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేశారు. ఈ దేశం మొత్తం ఆయనకు రుణపడి ఉంటుంది. ఆయన సేవలు రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకం" అని ప్రధాని గుర్తుచేసుకున్నారు.

శాస్త్రవేత్త మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. "దేశ అణుశక్తి విభాగానికి నాయకత్వం వహించి ఆయుధ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ అణు శాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం మరణం విచారకరం. దేశం నిర్వహించిన రెండు అణు పరీక్షలలో ఆయన పాత్ర చిరస్మరణీయం. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా" అని చంద్రబాబు రాసుకొచ్చారు.

# సంక్రాంతి సంబరాలు 2025

**కరపత్రం రామగిరి ప్రతినిధి, జనవరి 4.**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న వడ్లమూడి లోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం మరియు రైతు నేస్తం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 04 తేదీన నిర్వహించిన సంక్రాంతి సంబరాలు 2025 కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల అభ్యుదయ రైతులకు సంక్రాంతి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వ్యవసాయం పురాతనమైన వృత్తి అని మనందరికీ ఆహారం అందిస్తున్న వ్యవసాయంపై చిన్నచూపు తగదని, వ్యవసాయం లాభసాటిగా మార్చుకునేందుకు ఉన్న అన్ని అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. నేలను నమ్ముకుని పొలంలోనే అనేక



ప్రయోగాలు చేస్తూ సత్ఫలితాలు సాధించి రైతు లోకానికి ఆదర్శంగా నిలిచిన 250 రైతు కుటుంబాలను సత్కరించారు. ఇందులో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన యాదగిరి శ్రీనివాస్ ప్రకృతి సేంద్రీయ విధానం లో పురాతన వరి విత్తనాలు సాగు చేస్తూ భవిష్యత్ తరాల కోసం భద్రపరుస్తున్న రైతుల కేటగిరిలో సంక్రాంతి పురస్కారంకు ఎంపిక చేసి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె నాయుడు మరియు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మరియు విజ్ఞాన్ గ్రూప్ సంస్థల చైర్మన్ శ్రీ లావు రత్తయ్య రైతు నేస్తం ఫౌండేషన్ అధినేత వై వెంకటేశ్వరరావు ల చేతుల మీదుగా జ్ఞాపిక మరియు ప్రశంష పత్రం అందజేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి.....

**కరపత్రం శంకరపట్నం జనవరి 4**
ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శనివారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి, మృతికి గల



కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు మాట్లాడారు. మానకొండూరు మండలం వన్నారం గ్రామం మాజీ సర్పంచ్ పోలాడి రామారావు ఇటీవల మృతిచెందగా, సమాచారం తెలుసుకున్న మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, ఇదే గ్రామానికి చెందిన బండ రాధమ్మ అనే అనే మహిళ మృతిచెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అంత్యక్రియలో పాల్గొన్నట్లు రామారావు తెలిపారు. తాజా మాజీ జెడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, పోలాడి రామారావు, జనగామ దేవేందర్ రావు, భాకారపు రాములు తదితరులు ఉన్నారు.

## కరాటే ఆత్మవిశ్వాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తుంది..

- విద్యార్థులు తప్పకుండా నేర్చుకోవాలి...
- ప్రధానోపధ్యాయురాలు నీరజ..

**కరపత్రం శంకరపట్నం జనవరి 4**
బాలికలు కరాటే శిక్షణతో ఆత్మవిశ్వాసాన్ని శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చునని, మొలంగూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ బాలికలకు సూచించారు. శనివారం కరీంనగర్ జిల్లా మానకొండూరు



నియోజకవర్గం శంకరా పట్నం మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ మాట్లాడారు. బాలికల్లో మనో ధైర్యాన్ని పెంచేందుకు ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలో కరాటే శిక్షణను అందజేయడం జరుగుతుందని ప్రతి విద్యార్థిని ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత చదువుల వైపే ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ శ్రీధర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట జనవరి 4**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట గ్రామం నందుగల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానమునందు 2024 ధనుర్మాస ముక్కోటి ఉత్సవములు పై విషయమును పురస్కరించుకుని తమరికి మనవి చేయునది ఏమనగా! సదరు దేవస్థానమునందు "ధనుర్మాస





ముక్కోటి ఉత్సవములు" తేది: . ముక్కోటి ఏకాదశి పర్వదినము సందర్భంగా తేది. 10.01.2025 శుక్రవారం రోజున ఉఎఎగంఎఎ 05-30 ని? లకు శ్రీ స్వామివారు వైకుంఠ ద్వారం నుండి భక్తులకు (ఉత్తర ద్వార దర్శనం) దర్శనమిచ్చెదరు. మరియు తేది: 11.01.2025 శనివారం నాడు ఉ?గంఎఎ 10-00లకు శ్రీ గోదారంగనాయక స్వామి కూడార్లై ఉత్సవము. అమ్మవారి నోము జరుపబడును. ముఖ్యంగా తేది: 13.01.2025 సోమవారం రోజున ఉఎఎగంఎఎ 10-00 లకు శ్రీ గోదారంగనాయకుల (ఆండాళ్) కళ్యాణ మహోత్సవము జరుపబడును. తేది: 16-12-2024 నుండి తేది: 14-01-2025 వరకు ఘనంగా నిర్వహించబడును. ముక్కోటి ఏకాదశి పర్వదినము , ఇట్టి కార్యక్రమములలో భగవత్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము, కార్యనిర్వాహణ అధికారి కందుల సుధాకర్ తెలియజేశారు

## ప్రపంచంలో అతి పెద్ద సాంస్కృతిక విప్లవం.

(వెయ్యి గొంతులు -లక్ష డప్పులు )

**కరపత్రం ప్రతినిధి శంకరపట్నం జనవరి 4**
ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కళ ప్రదర్శనను విజయవంతం చేయండి. కేశపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఉన్నటువంటి మహిళ డప్పు కళాకారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతులు అనే కళా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరడంతో ఆనందంగా డప్పు కొడుతూ దరువు వేస్తూ, ఘన స్వాగతం పలికి మేము సైతం ఆ గొప్ప కార్యంలో పాల్గొంటామని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) జిల్లా కళా నాయకులు పుల్ల వెంకన్న డప్పు మాస్టర్ అందాసి డప్పు నారాయణ అంబాల శ్రీరామ్ లు పాల్గొన్నారు.

## పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరామ రక్ష.. ఒడితల ప్రణవ్ బాబు

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జనవరి 4**
నిరుపేదలపాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరామరక్షగా నిలుస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు సుమారు 10లక్షల విలువ చేసే ఎల్ఓసీలను,సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ప్రమాద సమయాల్లో బాసటగా నిలుస్తూ ఆర్థిక స్థోమత సరిగా లేని కుటుంబాలను ఆదుకుంటున్న





కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బైకును ఢీ కొట్టిన కారు వ్యక్తికి తీవ్ర గాయాలు...

**కరపత్రం శంకరపట్నం జనవరి 4**
ఓ కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన ఘటన శనివారం కరీంనగర్ జిల్లా ,మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది గ్రామస్తులు ఈఎంటి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం తాడికల్ గ్రామానికి చెందిన తాళ్ల దేవేందర్ వ్యక్తిగత అవసరాల కోసం కేశవపట్నం వెళ్లి తిరిగి స్వగ్రామం తాడికల్ కు



వస్తుండగా తాడికల్ గ్రామ శివారులోని పాత సినిమా టాకీస్ ఎదురుగా జాతీయ రహదారిపై కారు ఢీకొట్టడంతో దేవేందర్ కు తీవ్ర గాయాలు కాగా 108 వాహనానికి గ్రామస్తులు సమాచారం అందించగా 108 వాహన సిబ్బంది గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ మతి గోపికృష్ణ ఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన దేవేందర్ కు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## హనుమకొండ వాస్తవ్యులు తోట కిషన్ రావు తోట హైమావతి సహకారంతో ఒక పూట దివ్యాంగులకు భోజనం ఏర్పాటు



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 4**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో హనుమకొండ వాస్తవ్యులు తోట కిషన్ రావు తోట హైమావతి పుణ్య దంపతులు వారి కుమారుడు తోట సిద్దార్థ మన ఆశ్రమాల్లో ఉన్న దివ్యాంగ పిల్లలందరికి ఒక పూట భోజనం ఏర్పాటు చేశారు. వారు తప్పనిసరిగా వీలు చూసుకొని మన ఆశ్రమానికి ఒకసారి వచ్చి మా దివ్యాంగ పిల్లలందరికీ వారి ఆశీస్సులు ఇవ్వాలని ఆ



పేరెంట్స్ కమిటీ కోరుకుంటుంది. వారికి భగవంతుడు అన్ని విధాలుగా సహకరించాలని మా పేరెంట్స్ కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు

## ఒక కోటి ఎనభై లక్షల నిధులు అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం:రంగారెడ్డి జిల్లా,జనవరి 4, కరపత్రం**

పెద్ద చెరువు కట్ట ఫెన్సింగ్ మరియు క్రీడా ప్రాంగణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11 డివిజన్ లోని పెద్ద చెరువు కట్టకు ఫెన్సింగ్ మరియు క్రీడా ప్రాంగణ అభివృద్ధి కొరకు ఒక కోటి ఎనభై లక్షల రూపాయలు నిధులతో శ్రీకారం చుట్టి అట్టి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి.





ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి పనులు నెలరోజులు లోపట పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, మరియు స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పంతంగి మాధవి, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు ,ఎల్ఓసిల పంపిణీ..



- కాంగ్రెస్ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు..

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, జనవరి 4.**

వీణవంక మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల అనారోగ్యానికి గురి అయి,చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ ఓడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా, వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నుండి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ చెక్కులు రావడం జరిగింది. మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన ఉప్పరవేన రంజిత్ సీఎంఆర్ఎఫ్ పథకం కింద (18,000), రూపాయల చెక్కును, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల శ్రీకాంత్ కు సీఎంఆర్ఎఫ్ పథకం క్రింద (4,40,000) రూపాయల చెక్కును,పోతిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన మునిగాల స్వర్ణలత కు (9,00,000) రూపాయల ఎల్ ఓ సి రాగ,హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, చొక్కా రావు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పోతరవెన సతీష్, ప్రధాన కార్యదర్శి, చింతల హరీష్ రెడ్డి,కంకణాల జగదీశ్ రెడ్డి, మడ్డి అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం జనవరి 5 2025

# మండల వైద్యాధికారి ఛాయాదేవి సేవలు మారువలేనివి

## జిల్లా ఇంచార్జి విద్యాశాఖధికారి హనుమంతు

**కరపత్రం న్యూస్ :**

ధర్మారం జనవరి 04:గత ఎనిమిదేళ్లుగా ధర్మారం మండలానికి మండల వైద్యాధికారిగా ధర్మారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తూ శనివారం రోజున పదవీ విరమణ చేస్తున్న ఫినుమల్ల ఛాయాదేవి సేవలు ఆదర్శనియమనీ, పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి విద్యాధికారి మరియు డి.సి.ఈ.బి సెక్రెటరీ వాలుక హన్మంతు అన్నారు. ధర్మారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల వైద్యాధికారి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఇదే కార్యక్రమంలో మండల విద్యాధికారి చాయదేవి ఉద్యోగ విరమణ సందర్భంగా మండల ఉపాధ్యాయుల బృందం సమర్పించిన జాడి శ్రీనివాస్ రచించిన అక్షరమే ఆయుధం అనే సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి డీఈఓ హనుమంతు మాట్లాడుతూ:1984 సంవత్సరంలో కేవలం 398 రూపాయల వేతనం తో ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టిన ఛాయాదేవి గారిది సామాన్య మధ్యతరగతి కుటుంభం అనీ,పెద్దపల్లి స్వస్థలం.స్వాతంత్ర్య సమరయోధులైన తండ్రి శంకరయ్య గారి ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివి మొదటగా ప్రాథమిక ఉపాధ్యాయురాలిగా పెద్దపల్లి మండలం లోని చందపల్లిలో తన ఉపాధ్యాయ ప్రస్థానాన్ని ప్రారంభించి,తర్వాత జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా,మండల విద్యాధికారిణిగా విద్యారంగంలో ఎనలేని సేవలను అందించిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో శ్రమించిందనీ,ప్రధానోపాధ్యాయురాలిగా తను పనిచేసిన జూలపల్లి,ధర్మారం ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర వేసిందనీ,పని చేసిన ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు కేరిర్ గైడెన్స్ క్లాసులు, ప్రేరణా తరగతులు, వ్యక్తిత్వ వికాశ శిక్షణలు ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సాహించారనీ,విద్యాభివృద్ధితో బాటు ప్రతీ సంవత్సరం వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థుల్లో శాస్త్రీయ భావనలు పెంపొందించిందన్నారు.అలాగే ప్రతీ సంవత్సరం



విద్యార్థుల్ని జిల్లా స్థాయి నుండి ఢిల్లీ వరకు ఎర్రకోట,అక్షరధామ్, పార్లమెంట్, తాజ్ మహల్, మధుర శ్రీకృష్ణ టెంపుల్,గోల్డెన్ టెంపుల్, వాఘా సరిహద్దులో సైనిక శిభిరాల సందర్శన,రెండు తెలుగు రాష్ట్రల్లోని రామప్ప, బాసరా, భద్రాచలం, పాపికొండలు, గోల్కొండ, చార్మినార్ వంటి అనేక చారిత్రక ప్రదేశాలకు విద్యార్థుల్ని విజ్ఞాన విహార యాత్రలకు తీసుకువెళ్లినారని పేర్కొన్నారు.. అలాగే ప్రతీ సంవత్సరం వివిధ పండుగల నిర్వహణ, మాక్ ఎన్నికల నిర్వహణ,వార్షికోత్సవాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ప్రదర్శింపజేసేవారనీ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేషనల్ గ్రీన్ కోర్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిరక్షణ,కాలుష్య నివారణ,డెంగ్యూ నివారణ, అంటువ్యాధుల నిర్మూలన వంటి అంశాలపై అనేక అవగాహన సదస్సుల నిర్వహించటం చేశారన్నారు.ముఖ్యంగా పాఠ్యంశాలలో ఉన్న విషయాలను నిజజీవితంలో వినియోగపడేలా అవగాహన కల్పించేవారనీ,వీరి సేవలను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఛాయాదేవికి గ్రీన్ కోర్ అవార్డు ఇవ్వటం జరిగిందన్నారు.

ధర్మారం మండల తహసీల్దార్ ఆరిపోద్దీన్ మాట్లాడుతూ: సామాజిక సేవలో భాగంగా ఛాయాదేవి కొరమండల్ ఇంటర్నెషనల్, లయన్స్, ఆలయన్స్ క్లబ్బుల సహకారంతో పాఠశాల స్థాయిలో మండల స్థాయిలో అనేక కార్యక్రమాలను నిర్వహించటం గొప్ప విషయం అన్నారు పదవ తరగతిలో 10 జిపియే సాధించిన విద్యార్థులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర స్థాయిలో విమానయాణం చేసే అదృష్టాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేశారన్నారు.వందేమాతరం పౌండషన్ నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు తేవటంలో ఛాయాదేవి కృషి మరువలేనిదన్నారు. వారి వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం వారి ఉత్తమ సేవలకు తార్కాణమని పేర్కొన్నారు.

జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సమయంలో పేదవాడి ఫిల్టర్, వ్యర్థలా పుట్టుక-సక్రమ నిర్వహణ పట్టిక, వంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థులతో చేయించి అనేక ఇన్ స్పయిర్ అవార్డులు గెలుపొందటం వారి ప్రతిభకు నిదర్శమన్నారు.ప్రధానోపాధ్యాయురాలిగా పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల్ని సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి బాటలో నడిపారన్నారు . ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం గల ఛాయాదేవి తాను చేపట్టిన కార్యక్రమాలు అన్ని విజయవంతం కావటం లో తోటి ఉపాధ్యాయుల సమిష్టి కృషి మరువలేనిదని పేర్కొనటం ఛాయాదేవి గొప్పదనానికి నిదర్శనమన్నారు.వీరి యొక్క విశేష సేవలను గుర్తించిన విద్యాశాఖ ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒకసారి పెద్దపల్లి జిల్లా స్థాయిలో అవార్డులు రావటం వారి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చి తన అసమాన్య ప్రతిభతో ఉత్తమ సేవలను అందించినందుకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు చాయదేవి దంపతులను శాలువలతో సన్మానించి మెమోంటో అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్. మాలతిలత మండల నోడల్ ఆఫీసర్ పోతు ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దార్ ఉదయ్ కుమార్,ఏ ఏ పి సి చైర్ పర్సన్ లహరి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, వివిధ మండలాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు



**కరపత్రం:జనవరి 04**

ఈరోజు మల్లాపూర్ మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడానికి జిల్లా ఉద్యాన శాఖ మరియు లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవ ప్రసాద్ మాట్లాడుతూ మల్లాపూర్ మండలంలో ఇప్పటికే 106 మంది రైతులు 52%శీ%ఎకరాలలో ఈ పంటను సాగు చేస్తున్నారన్నారు మరో రెండు వందల యాభై ఎకరాలలో ఈ పంటను సాగు చేయాలని అవసరం రీత్య టార్గెట్ నిర్దేశించామన్నారు ఆయిల్ పామ్ పంట సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులకు 90% సబ్సిడీతో బీసీ జనరల్ రైతులకు 90% సబ్సిడీ అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ డ్రిప్పు పరికరాలను అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు పంట సాగు గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు సాగు చేసే రైతులు అంతర్ పంటగా కోకో పంట వేయాలని కోకో పంట సాగుతో ఎకరానికి రెండు లక్షలు రాబడి ఉంటుందని పేర్కొన్నారు తరువాత లోహిని కంపెనీ ప్రతినిధి మరియు సాంకేత సలహాదారు రంగనాయకులు మాట్లాడుతూ రైతులకు మెలుకువలు తెలిపారు అలాగే ఉద్యాన శాఖ మండలఅధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసేవారు అరటి బొప్పాయి మరియు కూరగాయలుసాగు చేయడం ద్వారా సమీకృత ఉద్యాన మిషన్ ద్వారా సబ్సిడీ పొందవచ్చును తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఏవో లావణ్య మాట్లాడుతూ రైతులకు సేంద్రియ సాగు పద్ధతులు పీఎం కిసాన్ రైతు భరోసా కార్యక్రమాలను రైతులకు వివరించారు ఇట్టి కార్యక్రమంలో ఏడిఏ మెట్పల్లి దండ రమేష్ మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు

# సింగరేణి ఆధ్వర్యంలో దుబాయ్ లో ఉద్యోగాలు

**- ఆర్జీ -1 జియం లలిత్ కుమార్**

**కరపత్రం రామగుండం జనవరి, 04:**



ఆర్జీ -1 ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు 18 సంవత్సరములు నిండి టువీలర్ లైసెన్స్ కలిగి హిందీ, ఇంగ్లీష్ వచ్చిన నిరుద్యోగులు. టామ్ కామ్ స్కిల్ డెవలప్మెంట్ కంపెనీ హైదరాబాద్ వారి నిర్వహణలో దుబాయిలోని జోమనియాటో కంపెనీలో పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్జీ -1జీఎం లలిత్ కుమార్ తెలిపారు. దుబాయ్ లో నెలరోజుల పాటు శిక్షణ ఇచ్చి తర్వాత నెలకు 35 వేల రూపాయల జీతం అదనంగా అలవెనుసులతో పాటు వసతి, ఆహారం ఉచితంగా కల్పించనున్నారని తెలిపారు. పూర్తి వివరాలకు నిరుద్యోగులు ఆర్జీ -1 జీవీటీసీ లో ఇ.లక్ష్మినారాయణ డీజీ యం ను స్వయంగా కలిసి కానీ ఫోన్ ద్వారా కానీ 9100591445 నంబర్ కు చేసి దరఖాస్తు చేసుకోవాలని అయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సంక్రాతి తరువాత ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.

# పొలంలో వరి నారుతో సీ ఎం పేరు ప్రధర్శనా..

**- సీ ఎం పై అభిమానాన్ని చాటుకున్న మహిళా కాంగ్రెస్ నాయకురాలు శోభారాణి**

**కరపత్రం న్యూస్ జగిత్యాల::**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానాన్ని పొలంలో వరి నారుతో చాటి చెప్పిఅందరికి ఆదర్శంగా నిలిచారు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి....శోభారాణి ప్రతి సారి తన పొలంలో కాంగ్రెస్ నేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి పేర్లను పొలంలో తానే స్వయంగా వరి నారుతో రాస్తూ కాంగ్రెస్ పార్టీలోని నాయకులపై ఉన్న అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకుంటున్నారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి




మండలం బతికేపల్లి మాజీ సర్పంచ్, పెగడపల్లి మాజి జడ్పిటీసి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి శనివారం వ్యవసాయ పొలంలో వరి నాట్లు వేస్తుండగా తన ఆలోచనకు పదునుపెట్టి ప్రతి ఏడు లాగానే ఈ సారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును వరి నారుతో ప్రదర్శించి రైతుల పక్షపాతి సీఎం అని చాటిచెప్పే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ తెలంగాణలో ఏడాది క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా పిదప మహిళాలకు ఉచిత రవాణా సౌకర్యం , నూతన ఉద్యోగాల నియామకాలు, రైతులకు 2 లక్షల రుణమాఫీ, 500 లకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్రన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న సీ ఎం ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేయడానికే తాను పొలంలో రేవంత్ రెడ్డి పేరును ప్రదర్శించానని శోభారాణి తెలిపారు.శోభారాణిని కాంగ్రెస్ శ్రేణులతో పాటు, ప్రజలు నేటిజన్లు అభినందించారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి 68వ ఎస్ జి.ఎఫ్ అండర్ 19 వాలీబాల్ పోటీలకు ఎంపిక




**కరపత్రం : ధర్మారం జనవరి 04:**

ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ సీఈసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న బి. సింధు ప్రియా జాతీయస్థాయి అండర్ 19 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 10 నుంచి 12 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలు ఈనెల 6 నుంచి 10 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడలో జరిగే 68వ ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటుంది అని తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య, మేకల సంజీవరావులు, ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ ,కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో సమీక్షా సమావేశం....

**- నిందితులకు శిక్ష పడటం లో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనది**
**- కన్వెక్షన్ రేట్ పెంచాలి :పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**కరపత్రం రామగుండం జనవరి, 04:**





కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ గౌరవ కోర్ట్ లలో అండర్ ట్రయల్ ఖైదీలని జైలు నుండి పోలీసు ఎస్కార్ట్ ద్వారా తగు జాగ్రత్తలు తీసుకొని మరియు జైల్ అథారిటీస్, గౌరవ కోర్టు స్టాఫ్ మరియు సంబధిత అధికారులతో సమన్వయంతో కోర్ట్ యందు ప్రవేశపెట్టాలని అదేవిధంగా నేరస్థులకు శిక్ష పడే విధంగా సాక్షలను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగే విధంగా చూడాలని సిపి కోర్టు లైజన్ మరియు కోర్టు డ్యూటీ అధికారులకు సూచించడం జరిగింది. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టిన కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో ( కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు.కోర్టులో డిస్పోజలైన కేసులను ( సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ) లింకు నందు తప్పకుండ అప్లోడ్ చేయవలెను. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు.